ప్రజాశక్తి
సోమవారం 26 ఆగస్టు 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

ఆరుతడి పంటలకే నీరు..

- డ్యాములు నిండిన వేళ ఇదేం నిర్ణయం
- కుడికాలువకు నీటి విడుదలపై ప్రభుత్వ ప్రకటన



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కృష్ణానదిపై ఉన్న శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీలు అన్నీ నిండి పోయాయి. గేట్లు ఎత్తేసి సముద్రం లో నీటిని వదిలిపెట్టాల్సిన పరిస్థితి కూడా వచ్చింది. ఈ ఏడాది సాగు నీటికి, తాగునీటికి ఇబ్బంది లేదని భావించారు రైతులు. కుడికాలువకు సాగునీటిపై ఆదివారంనాడు ప్రభుత్వం నిర్ణయం ఏమిటనేది కలెక్టర్ అన్సారియా ఓ ప్రకటనలో వెల్లడించారు. కుడికాలువ పరిధిలోని ఆయకట్టులో ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. కృష్ణాబోర్డు నీటి కేటాయింపుల ప్రకారం నీటి సరఫరా ఉంటుందని వెల్లడించారు. డ్యాములన్నీ నిండినవేళ ఇదేం నిర్ణయం? రైతులకు మేలు చేయడానికా? కీడు చేయడానికా? అనేదీ ఆలోచించాలి. కృష్ణా బోర్డును సాకుగా చూపి ▶ 2లో

మాజీ ఎమ్మెల్యే డేవిడ్‌రాజు కన్నుమూత

- మంత్రి స్వామి సంతాపం
- నేడు మట్టిగుంటలో అంత్యక్రియలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అనారోగ్యంతో మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు(66) హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందారు. ఆయన మృతికి రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పాలపర్తి డేవిడ్ రాజు స్వగ్రామం మట్టిగుంటలో సోమ వారం అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ▶ 2లో



డేవిడ్‌రాజు (ఫైల్)

ప్రజలకు ఎంపీ మాగుంట శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా జిల్లా ప్రజలకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. చెడుని పారదోలి ధర్మాన్ని ఉద్ధరించడానికి శ్రీమహవిష్ణువు ఎత్తిన దశావతారాలలో 8 అవతారం శ్రీకృష్ణావతారమని తెలిపారు. ద్వాపర యుగంలో శ్రావణమాసం, కృష్ణపక్షం, అష్టమి రోజున కంసుని చెరసాలలో దేవకీ వసుదేవులకు శ్రీకృష్ణుడు జన్మించాడన్నారు. ఆ రోజునే శ్రీ కృష్ణ జన్మాష్టమిగా, కృష్ణ జయంతిగా, గోకులాస్టమిగా దేశ ప్రజలు జరుపుకుంటారన్నారు. జిల్లా ప్రజలు ఉపవాసదీక్షలతో, సహస్ర నామా లతో శ్రీకృష్ణుని పూజించి ఉట్టి తదితర సాంప్రదాయ కార్యక్రమాలలో ఆనందంగా పాల్గొంటారన్నారు. జీవితంలో సకల శుభాలు పొందాలని కోరుతూ జిల్లా ప్రజలకు శ్రీ కృష్ణ జయంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు

చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



వీక్షణ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వెంకట మురళి

పరిశ్రమలలో ప్రమాదాల నివారణపై అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. పరిశ్రమల నిర్వహణ, ప్రమాదాల నియంత్రణపై అనుబంధ శాఖల అధికారులతో ఆదివారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. పరిశ్రమలలో మానవ వనరుల సంరక్షణపై ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. విపత్తులు, ప్రమాదాలు జరిగిన తర్వాత సహాయక చర్యల కంటే ముందస్తు సంరక్షణ చర్యలు ముఖ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెడ్, ఆరెంజ్ కేటగిరిలలో ఉన్న పరిశ్రమలను అధికారులు తనిఖీలు చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ చట్ట ప్రకారం ఆయా పరిశ్రమలు నిర్వహిస్తున్నాయా? అనే అంశాలపై అధికారులు దష్టి పెట్టాలన్నారు. సూచించిన 19 ప్రధాన పరిశ్రమలలో అధికారులు బృందాలుగా వెళ్లి పరిశీలించాలన్నారు. నిబంధనల వర్తింపుపై నిశిత పరిశీలన ఉండాల న్నారు. ఈబిసిబి నిబంధనల అమలు తీరుపై నివేదిక ఇవ్వాలన్నారు.

పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల గణన చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. పరిశ్రమలలో మానవ వనరుల సంరక్షణ, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆ కార్మికులకు వేతనాల చెల్లింపులు, బీమా, ఈఎస్ఐ, పిఎఫ్ వర్తింపుపై తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ముఖ్యంగా గ్రానైట్ పరిశ్రమలు, పాలిషింగ్ యూనిట్లలో కార్మిక శాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. పరిశ్రమల నుండి ప్రమాదకర ఉద్గారాలు వెలువడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నీరు, గాలి, పర్యావరణం కలుషితం కాకుండా చూడాలన్నారు. చట్టాల అమలు తీరుపై పరిశ్రమలలో పనిచేసే సిబ్బంది, కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా పరిశ్రమలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా నియంత్రణ చర్యలపై ఆయా పరిశ్రమలలో తీసుకుంటున్న చర్యలను పరిశీలించి నివేదించాలన్నారు. బాపట్ల జిల్లాలో పరిశ్రమల ద్వారా ఏ వ్యక్తికి ఎలాంటి హాని జరగరాదని, ప్రాణ నష్టం ఉండరాదని చెప్పారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై రామకష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వశక్తి సంఘాల మహిళలు

లక్షాధికారులుగా మారేలా చర్యలు

- కలెక్టర్ తమీమ్ అన్సారియా

- మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్వశక్తి సంఘాల మహిళలందరూ ఆర్థికంగా ఎదిగి లక్షాధికారులుగా మారేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. 'లఖ్‌పతి దీదీ' పథకం ద్వారా వారికి ఈ దిశగా అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వం నుంచి అందజేస్తున్నామన్నారు. ఆదివారం మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో నిర్వహించిన 'లఖ్ పతి దీదీ సమ్మేళనం' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని స్వయం సహాయక సంఘాల మహిళలతో ముచ్చటించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకాశం భవనం నుంచి కలెక్టర్, జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం హాజరైన లబ్ధిదారులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడి ఈ పథక లక్ష్యాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు ఆర్థికంగా మరింత సాధికారత సాధించి ఏడాదికి రూ.లక్షకు పైగా ప్రతి మహిళ ఆదాయం ఆర్జించేలా చేయాలన్నదే లక్ష్యమన్నారు. ఆసక్తి మేరకు స్వయం ఉపాధి కోసం వివిధ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా బ్యాంకు లింకేజీ, కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, స్త్రీ నిధి, ఉన్నతి, రివాల్వింగ్ ఫండ్, కమ్యూనిటీ ఎంటర్‌ప్రైజ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. జిల్లాలో మొత్తం 45,421 స్వయం సహాయక సంఘాలు ఉండగా వీటిలో 4,57,453 మంది సభ్యులుగా ఉన్నారన్నారు. వీరిలో 7,109 మందిని వంద రోజుల్లోనే లక్షాధికారులుగా మారేలా యూనిట్లు స్థాపించుకునేలా ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి లక్షాధికారులుగా మారే అవకాశం ఉన్న మరో 1,19,058 మందికి కూడా రుణాలు ఇస్తామన్నారు. వచ్చే 100 రోజుల్లో లఖ్ పతి దీదీలుగా మారే అవకాశం ఉన్నవారికి ప్రశంసపత్రాలతో పాటు రూ.88.80 కోట్ల విలువైన రుణాలకు సంబంధించిన చెక్కులను కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ టి.వసుంధర, డిపిఎంలు పి.డేవిడ్, సుబ్బారావు, కృపారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఇతర అధికారులు

నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

డీఎస్పీ రామాంజనేయులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల సబ్‌డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తామని బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు అన్నారు. ప్రధానంగా గంజాయిపై దృష్టి సారిస్తున్నామన్నారు. గంజాయి విక్రయాలు చేసినా, కొనుగోలు చేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో విద్యా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని మహిళలను వేధించినా, వెంటబడినా, వారి పట్ల దురుసుగా ప్రవర్తించినా కఠిన చర్యలు ఉంటాయని బాపట్ల డీఎస్పీ హెచ్చరించారు. ప్రధానంగా తల్లిదండ్రులు, వారి పిల్లలపై శ్రద్ధ చూపాలని మైనర్లు వాహనాలు తోలుతూ ఏదైనా ప్రమాదాలకు కారకులైతే అందరిపై చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లపై తమ సిబ్బంది ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతారని, పోలీసుల నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. బాపట్ల జిల్లా ప్రధాన కేంద్రంలో ఉన్న ట్రాఫిక్ సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపుతామని, ప్రధాన రహదారులలో వాహనాలు నిలిపితే చర్యలు తప్పవన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ రామాంజనేయులు

మాజీ ఎమ్మెల్యే డేవిడ్‌రాజు కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు 1958 మే 7 ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామంలో జన్మించారు. ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్(ఎంఎ), ఎల్ఎల్‌బిలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. పాలపర్తి డేవిడ్‌రాజు రాజకీయ జీవితం 1987లో తెలుగుదేశం పార్టీ సభ్యునిగా ప్రారంభమైంది . ఆ తర్వాత మండల ప్రజా పరిషత్ సభ్యుడిగా ఎదిగారు. అనంతరం 1995-99 మధ్య కాలంలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్‌గా జిల్లా అభివృద్ధికి ఎనలేని సేవలందించారు. 1999లో మొదటిసారి ఆయన తెలుగుదేశం పార్టీ తరపున సంతనూతలపాడు నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. 2009 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. తరువాత ఆయన 2010 సంవత్సరంలో వైసిపిలో చేరారు. 2014 ఎన్నికలలో ఆయన వైసిపి తరపున యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యునిగా ఎన్నికయ్యారు 2016లో ఆయన తెలుగుదేశం పార్టీకి మారారు. 2019 ఎన్నికలలో టిడిపి, వైసిపిలలో ఎమ్మెల్యే టిక్కెట్ కోసం చేసిన ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. 2023 డిసెంబర్ ఎన్నికల ముందు పాలపర్తి డేవిడ్‌రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన కుమారుడు పాలపర్తి విజేష్ రాజ్ 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. పాలపర్తి డేవిడ్‌రాజుకు భార్య విద్యుల్లత, కుమారులు విజేష్ రాజ్, సుజేష్ రాజ్ కుమార్తె సుహితా రాజ్ ఉన్నారు.

మంత్రి డిబివి స్వామి సంతాపం

పాలపర్తి డేవిడ్‌రాజు మృతికి రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ, సచివాలయాలు, గ్రామ వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి సంతాపం తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు మృతి బాధాకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా సంతనూతలపాడు, యర్రగొండపాలెం ప్రజలకు విశేష సేవలందించారన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషి చేశారన్నారు. డేవిడ్‌రాజు ఏ పదవిలో ఉన్నా ప్రజల కోసం పనిచేశారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

పాలపర్తి మృతికి దామచర్ల సంతాపం

మాజీ ఎమెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు మృతికి ఒంగోలు శాసనభ్యులు దామచర్ల జనార్ధనరావు సంతాపం ప్రకటించారు. పాలపర్తి డేవిడ్‌రాజు మరణం దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ప్రగతిపూర్వక రాజకీయాలలో ఎంతో సౌమ్యునిగా పేరు గాంచిన డేవిడ్‌రాజు మృతి రాజకీయాలలకు తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నేడు మట్టిగుంటలో అంత్యక్రియలు

మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు అంత్యక్రియలు స్వగ్రామమైన నాగులుప్పలపాడు మండలం మట్టిగుంటలో సోమవారం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు. పాలపర్తి డేవిడ్‌రాజు భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి మట్టిగుంట తరలించి ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. సాయంత్రం మట్టిగుంటలో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆరుతడి పంటలకే నీరు..

(మొదటిపేజీ తరువాయి)

రిజర్వాయర్లలో నీరు పుష్కలంగా ఉన్నా విడుదల చేయకపోవడం ఏమిటన్నదే ప్రశ్న. కుడికాలువ పరిధిలో ఉన్న ఆయకట్టులో ఆరుతడి పంటలే సాగు చేసుకోవాలని నిర్ణయించారు. వరుసగా రెండేళ్ల నుంచీ మాగాణికి విరామం ప్రకటించాల్సి వచ్చింది. కేవలం రిజర్వాయర్లలో నీరు లేకపోవడం వల్లనే ఆరుతడి పంటలకు కూడా నీళ్లు రాలేదు. తాగునీటి అవసరాల కోసం నీటిని ఇచ్చారు. చెరువులు, ఎస్ఎస్ ట్యాంకులు నింపారు. ఈ ఏడాది మాగాణి సాగు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో సాగునీటిపై ప్రభుత్వం నిర్ణయం రైతులకు నష్టం చేయనుంది. ఇప్పటికే బియ్యం ధరలు కూడా పెరిగాయి. ఈ ఏడాది కూడా మాగాణి లేకుంటే ఇంకా పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో కుడికాలువ కింద 5 నియోజకవర్గాల్లో 14 మండలాల్లో 1,04,469 ఎకరాల్లో మాగాణి, 1,49,823 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేస్తారు. మొత్తం 2,584,392 ఎకరాల ఆయకట్టు రిజిస్టర్ అయి ఉంది. ఈ కాలువ నుంచే 98 తాగునీటి చెరువులు, మరో 4 స్టోరేజీ ట్యాంకులకు నీటిని నింపుతారు. అయితే ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలోనే ఆరుతడి పంటలకే నీరివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. సెప్టెంబరు మొదటి వారం నుంచీ వచ్చే మార్చి వరకూ నీటిని విడుదల చేస్తారు. ఇక ఆరుతడి పంటలు కావడంతో నిరంతర సరఫరా కూడా కనిపించడం లేదు. వారంబంధీ విధానం అమలుచేయాలని నిర్ణయించారు. వరుసగా 9 రోజులు నీటిని సరఫరా చేసి 6 రోజుల పాటు నిలిపేస్తారు. ఈ పద్ధతిలో మేజర్లకు నీటిని అందిస్తారు. ఇందుకోసం ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖల పర్యవేక్షణ ఉంటుందని ప్రకటించారు. నీళ్లు లేనప్పుడు పెట్టే పద్ధతి ఇదీ. ఇప్పుడు అన్నీ డ్యాముల్లో నీళ్లు ఎక్కువై గేట్లు ఎత్తేస్తున్నారు. సముద్రం పాలవుతున్నాయి. వాటిని సక్రమంగా వినియోగించుకోకుండా ఆరుతడి పంటలకే నీరిస్తామనడం రైతులకు నష్టం చేస్తుంది. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు దీనిపై స్పందించాల్సి ఉంది. రెండేళ్లుగా మాగాణి లేనందున ధాన్యంతో పాటు పశుగ్రాసం కొరత కూడా తీవ్రంగా ఉంది. ఈ ఏడాది నీళ్లివ్వకపోతే సాగర్ ఆయకట్టులో రైతులు తీవ్రంగా దెబ్బతింటారు. మిగతా ప్రాంతాలపైనా దీని ప్రభావం ధరల రూపంలో ఉంటుంది.

గల్లంతైన యువకుల మృతదేహాలు లభ్యం

ప్రజాశక్తి-దర్శి

సాగర్ కాలువలో ఈతకెళ్లి ముగ్గురు యువకులు గతల్లంతైన విషయం తెలిసింది. అందులో పోతిరెడ్డి లోకేశ్వర్‌రెడ్డి మృతదేహం శనివారం లభ్యమైంది. మిలిగిన వారి ఆచూకీ కోసం ఎన్‌డిఆర్‌ఎఫ్ బందాలు, గజ ఈగాళ్ళతో ఆదివారం గాలింపు చర్యలు చేపట్టారు. చివరకూ బత్తుల మణికంఠరెడ్డి, కుందురు చందుకిరణ్ కుమార్‌రెడ్డి మృతదేహాలు లభ్యమయ్యాయి. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను బంధువులకు అప్పగించారు.కొత్తపల్లికి చెందిన లోకేశ్వర్‌రెడ్డి మతదేహాన్ని టిడిపి దర్శి నియోజక ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. సిపిఎం నాయకులు తాండవ రంగారావు, సందు వెంకటేశ్వరరావు, కెవి.పిచ్చయ్య, నాగేశ్వరరావు, యోహాను తదితరులు కుందూరు చంద్రకిరణ్‌కుమార్‌రెడ్డి మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి వైద్యులతో ఫోన్లో మాట్లాడి పోస్టు మార్టం ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కోరారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



నివాళులర్పిస్తున్న గొట్టిపాటి లక్ష్మి



నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

పుస్తక పఠనం

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు శాఖా గ్రంథాలయంలో చదవటం మకెంతో ఇష్టం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి ముఖ్యమైన విషయాలను నోట్ పుస్తకంలో రాసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు వర్ధనరాజు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

31న మండల సమావేశం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 31న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రమణమూర్తి తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని ఎంపిడిఓ తెలిపారు.

సముద్రంలో చేపల వేటకెళ్లి వ్యక్తి మృతి

ప్రజాశక్తి- కొత్తపట్నం

సముద్రంలో చేపల వేటకు వెళ్లి ప్రమాద వశాత్తు నీటిలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని మడనూరు పెద్ద పట్టపు పాలెం గ్రామంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. పెద్దపట్టపు పాలెంకు చెందిన పొన్నపూడి లింగయ్య (44) శనివారం సాయంత్రం ఐదు గంటలకు సముద్రంలో చేపల వేటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. దీంతో బంధువులు లింగయ్య ఆచూకీ కోసం సముద్రపు ఒడ్డున గాలించాడు. వైష్ణవి హేచరీ ఎదురుగా సముద్ర తీరం వద్ద లింగయ్య మృతదేహాన్ని ఆదివారం గుర్తించారు. చేపల వేట సమయంలో ప్రమాదవశాత్తు సముద్రపు అలలకు నీటిలో పడి ఊపిరాడక చనిపోయి ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. కొత్తపట్నం ఎస్ఐ వేముల సుధాకర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

సేవా కార్యక్రమాలే 'మానవతా' ధ్యేయం

డాక్టర్ బి. హరిబాబు

ప్రజాశక్తి-శింగరాయకొండ

చనిపోయిన వారికి ఫ్రీజర్ బాక్స్‌లు అందజేయడంతోవ పాటు, ప్రజలకు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు, జాతీయ పండుగలు నిర్వహించడమే మానవతా సంస్థ లక్ష్యమని డాక్టర్ బవ. హరిబాబు తెలిపారు. మానవత సంస్థ సమావేశం గుంటక రామలక్ష్మమ్మ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.హరిబాబు, చైర్మన్ జెట్టి సూర్యశేఖర్‌రెడ్డి, మానవత సంస్థ జిల్లా కమిటీ జాయింట్ సెక్రటరీ ఎంవి.రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ కార్యదర్శి కోటపాటి నారాయణ మాట్లాడుతూ ఊళ్ళపాలెం, పాకల, కలికివాయి గ్రామాల్లో మానవతా సంస్థ ప్రచార నిమిత్తం ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో శాంతి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కోల్‌కత్తాలో మహిళా డాక్టర్ పై జరిగిన అమానుష చర్యను ఖండించారు. ఆమె మృతికి సంతాప సూచికంగా కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ లక్ష్మి నారాయణ, మానవత సంస్థ జిల్లా జాయింట్ సెక్రటరీ ఎంవి.రత్నం, ట్రెజరర్ మహంకాళి నరసింహారావు, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, టి.రామూర్తి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డాక్టర్ బి. హరిబాబు

డేవిడ్‌రాజు అందరివాడు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. యర్రగొండపాలెం 2009లో దళిత నియోజకవర్గంగా ఏర్పడింది. పాలపర్తి డేవిడ్‌రాజు ఆ ఎన్నికల్లో టిడిపి తరుపున బరిలో దిగి కాంగ్రెస్ పార్టీ అ్యభ్యర్థిగా పోటీ చేసిన ఆదిమూలపు సురేష్ చేతిలో ఓటమిపాలయ్యారు. అనంతరం వైసిపిలో చేరి 2014లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బూదాల అజితారావుపై గెలుపొందారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో గెలిచిన రెండేళ్లకే ఆమర టిడిపిలో చేరారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో స్వర్గీయ వేగినాటి కోటయ్య తర్వాత అంతటి మంచి పేరు సంపాదించారు. అంబేద్కర్ భవనం, క్రీడా వికాస కేంద్రం, బాలికల వసతి గృహం, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, ఆడిటోరియం, ఇలా అనేక శాశ్వత పనులు చేపట్టి నియోజకవర్గంలో మంచి పేరు తెచ్చుకున్నారు. అందుకే ఆయన్ను ఇటు వైసీపీ, అటు టిడిపి నాయకులు అభిమానిస్తారు, గౌరవిస్తారు. డేవిడ్‌రాజు మరణ వార్త తెలియడంతో నియోజకవర్గంలోని రాజకీయ నేతలు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. డేవిడ్‌రాజు మృతి తీరనిదని పేర్కొన్నారు.



పాలపర్తి డేవిడ్‌రాజు(ఫైల్)

డేవిడ్ రాజకీయ ప్రస్తానాన్ని పరిశీలిస్తే 1999లో టిడిపి తరుపున సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. 2004లో తిరిగి అక్కడి నుంచే పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్ధి దారా సాంబయ్య చేతిలో ఓటమి చెందారు. 2009లో పొత్తుల్లో భాగంగా సంతనూత లపాడు సిపిఎంకు కేటాయించారు. దీంతో డేవిడ్ రాజుకు యర్రగొండపాలెం నుంచి పోటీ చేసిన ఆదిమూలపు సురేష్ చేతిలో ఓటమి చెందారు. తర్వాత టిడిపిని వీడి 2014కు ముందు వైసీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో వైసిపి తరపున బరిలోకి యర్రగొండపాలెం ఎమ్మెల్యేగా గెలుపొందారు. 65 ఏళ్ల డేవిడ్‌రాజు రాజకీయ పయనం టిడిపితోనే మొదలైంది. తొలినాళ్లలో దగ్గుపాటి వెంకటేశ్వరరావు అనుచరుడిగా ఉన్నారు. 30 ఏళ్ల వయస్సులోనే నాగులుప్పలపాడు మండలాధ్యక్షుడిగా ఎంపికయ్యారు. టిడిపిలో చంద్రబాబు హవా ప్రారంభమైన తర్వాత దగ్గుపాటికి హ్యాండ్ ఇచ్చి చంద్రబాబు పంచన చేరారు. 1995లో ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. యువకుడిగా రాజకీయాల్లోకి వచ్చి దాదాపు 30 ఏళ్లు రాజకీయాల్లో కొనసాగారు. తన కుమారుడు విజేష్‌రాజును ఎమ్మెల్యేగా చూడాలన్న కోరిక తీరకుండానే డేవిడ్ రాజు కన్ను మూశారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విజయ్‌యాదవ్

భర్తపై కత్తితో దాడి

ప్రజాశక్తి-చీమకుర్తి

మొదటి భార్యను చూసుకుంటూ, తనను పట్టించుకోవడం లేదని ఆగ్ర హించిన రెండో భార్య భర్త మర్మాంగంపై కత్తితో దాడి చేసింది. ఈ ఘటన మండలం తొర్రగుడిపాడులో ఆదివారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... బీహార్ రాష్ట్రానికి చెందిన విజయయాదవ్ గత నాలుగు నెలలుగా తొర్రగుడిపాడులోని డెయిరీలో పనిచేస్తున్నాడు. ఆయనతో బీహార్‌కు చెందిన సీత అనే మహిళ కూడా అక్కడే పనిచేస్తుంది. విజయ్‌యాదవ్ భార్య,పిల్లలు బీహార్‌లోనే ఉంటున్నారు. తెలంగాణా రాష్ట్రంలోని కరీంనగర్ డెయిరీలో పనిచేస్తున్న సమయంలో సీతతో విజయ్‌యాదవ్‌కు పరిచయం ఏర్పడింది. దీంతో విజయ్‌యాదవ్ సీతను రెండో పెళ్లి చేసుకున్నాడు. అయితే ఇటీవల కాలంలో విజయ్‌యాదవ్ రెండో భార్య సీతను సరిగా చూడటం లేదు. ఆమె పట నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నాడు. సీత జీతాన్ని కూడా మొదటి భార్యకు పంపుతున్నాడు. అదేమని అడిగితే సీతను వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి విజయ్‌యాదవ్ నిద్రిస్తున్నాడు. అదే సమయంలో అతడి మర్మాంగంపై సీత కత్తితో దాడి చేసి గాయపరిచింది. తీవ్ర రక్తస్రావం కావడంతో భయపడిన సీత విషయాన్ని డెయిరీ యజమానికి చెప్పి పారిపోయింది. విషయం తెలుసుకున్న చీమకుర్తి సిఐ సుబ్బారావు ఘటనా స్థలానికి వెళ్లి విజయ్‌యాదవ్‌ను రిమ్స్‌కు తరలించారు. సీతను అదుపులోకి తీసుకొని ఒంగోలులోని సతీసదన్‌లో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.



గాయపడిన కార్మికుడు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

బైకును లారీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సంతనూతలపాడులోని ఎస్‌సి హాస్టల్ సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఓ కార్మికుడు గాయపడ్డాడు. క్షతగాత్రుడు బైకుపై ఒంగోలు వెళ్తున్నాడు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తి సంతనూతలపాడు శివారు ప్రాంతంలోని ఓ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఒరిస్సాకు చెందిన కార్మికుడు అని తెలిసింది.

ఆలయాల్లో చోరీ

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్ల–గిద్దలూరు రహదారిలోనున్న ఆంజనేయస్వామి, అక్క దేవతలు అంకాలమ్మ దేవాలయాల్లో శనివారం రాత్రి గుర్తుతెలియని చోరీకి పాల్పడ్డారు. తొలుత ఆంజనేయ స్వామి గుడిలోని హుండీని పగలగొట్టి అందులోని నగదును అహరించారు. అనంతరం అక్కదేవతలు అంకాలమ్మ ఆలయంలోని అమ్మవార్లకు సంబంధించిన చీరలను తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న రాచర్ల పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు టోల్ ప్లాజా వద్ద సిఐటియు ధర్నా

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

చాలీచాలని వేతనాలతో గత 20ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న టోల్ ప్లాజా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేడు బొల్లాపల్లి సమీపంలోని సింహపురి ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్ రేసి యాజమాన్యం నిర్వహిస్తున్న టోల్ ప్లాజా వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆదివారం తెలిపారు. కార్మికుల సమస్యల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న రేసి యాజమాన్యం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. నేడు నిర్వహించనున్న ధర్నాలో కార్మికులు పాల్గొనాలని కోరారు.

ఎస్ఐ రవీంద్ర బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కర్లపాలెం



ఎస్ఐ రవీంద్ర

కాకుమాను ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా కర్లపాలెం వచ్చిన రవీంద్ర ఎస్ఐగా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి సమస్యలున్నా ప్రజలు నేరుగా తనని సంప్రదించవచ్చని చెప్పారు ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



మురళీకృష్ణ జన్మదిన వేడుకల్లో టిడిపి నాయకులు

ఘనంగా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఈడే మురళీకృష్ణ పుట్టినరోజు వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులిమి డోలా శివకుమార్, నియోజకవర్గ నాయకులు దీపాల ప్రసాదు, దివి చంద్రశేఖర్, పడవల గంగాధర్రావు, పోతురాజు మురళీకృష్ణ, శివ, సాయి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించి పార్టీ బలోపేతానికి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సంఘ సభ్యులు

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత కార్మికులైన పద్మశాలీ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సేవా సంఘం కృషి చేయనున్నట్లు శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికుల విద్యార్థులకు ఆదివారం నోటు పుస్తకాలు కొత్తపేటలో పంపిణీ ప్రారంభించారు. 450మందికి నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 500 మార్కులుపైన వచ్చిన విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వనున్నట్లు తెలిపారు. నోటు పుస్తకాలు అందజేసిన దాత వంగర రవికాంత్‌కు అభినందనలు తెలిపారు. మురుగుడు సత్యనారాయణ, కౌతరపు శివనాగేశ్వరరావు, కౌతరపు పిచ్చయ్య శాస్త్రి, అందే శివప్రసాద్, దీపాల ప్రసాద్, తాడిపర్తి సత్యనారాయణ, బట్టు వెంకటేష్, ఒగ్గి హనుమంతరావు, కారంపూడి శంకరరావు పాల్గొన్నారు.

ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు



పోటీలు ప్రారంభిస్తున్న సిఐటియు అధ్యక్షులు మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా డివిజన్ స్థాయి ఆటల పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ యుటిఎఫ్ జెండా ఊపి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా మణిలాల్‌తోపాటు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి సుబ్రహ్మణ్యం మాట్లాడారు. స్థానిక ఎబిఆర్ డిగ్రీ, జూనియర్ కాలేజీ ప్రాంగణంలో రేపల్లె ప్రాంతీయ శాఖల (రేపల్లె రూరల్, రేపల్లె టౌన్, నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి, భట్టిప్రోలు) మధ్య ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలతోపాటు సామాజిక, సాంస్కృతిక విభాగాల్లో ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేయాలనే దృక్పథంతో యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఇక్కడ గెలిచిన వారు సెప్టెంబర్ 1న బాపట్లలో జరుగు జిల్లా స్థాయి పోటీల్లో, తర్వాత గుంటూరు బిఆర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులు సృజనాత్మకతను, పోరాటాలే కాకుండా ఆటలు, పాటలు, సామాజిక ఉల్లాసం కోసం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజం పట్ల అంకిత భావంతో పనిచేసే ఏకైక ఉపాధ్యాయ సంఘం పిడిఎఫ్ మాత్రమేనని అన్నారు. క్రికెట్, వాలీబాల్, షటిల్, చెస్, క్యారమ్స్, రన్నింగ్, 400మీటర్ల వాకింగ్, జావెలిన్‌త్రో, షాట్ పుట్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు కోనేరు సాయిప్రసాద్, ఉయ్యూరు శ్రీనివాసరావు, యుటిఎఫ్ మండలం అధ్యక్షులు రాజభూషణం, కార్యదర్శి వి సుబ్బారావు, సీనియర్ నాయకులు జి రవీంద్ర, లక్ష్మణుడు, రాధాకృష్ణ, కెపి నాయుడు పాల్గొన్నారు.

చీరాల : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ అన్ని వేళల అందుబాటులో ఉంటుందని యుటిఎఫ్ నాయకులు అన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు వివిధ ఆటల పోటీలు డివిజన్ స్థాయిలో ఆదివారం నిర్వహించారు. షార్ట్ పుట్, జవలిన్ త్రో, రన్నింగ్, వాకింగ్, కబడ్డీ, వాలీబాల్, షటిల్, క్రికెట్ పోటీలు జరిగాయి. పోటీల్లో ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలను యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడా వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, జిల్లా సహ అధ్యక్షులు పర్యవేక్షించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు సెప్టెంబర్ 1న జిల్లా స్థాయిలో జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో సీతారామరాజు, ఎస్ పాపారావు, పాలేటి సురేష్, కుర్రా రామారావు, కె వీరాంజినేయులు, కుర్రా శ్రీను, వేలుగొండరెడ్డి, రాజేష్, నాగ మల్లేశ్వరరావు, ఎం శ్రీను, భవాని ప్రసాద్, అంకిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.



చీరాలలో ఆటలు పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు



ప్రశంస పత్రాలు అందజేస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

విజేతలకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని జాండ్రపేట ఇస్కాన్ టెంపుల్‌లో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమాలకు ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా భగవద్గీత క్విజ్ పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలతో విద్యార్థుల్లో ఉన్న మేధస్సు పెంపొందిస్తుందని అన్నారు.



ముద్ర రుణాలు అందజేస్తున్న ఎంపిపి, జడ్పిటిసి

రూ.25లక్షల ముద్రా రుణాల చెక్కులు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక మండల సమైక్య ఆధ్వర్యంలో ప్రధాని ఆదేశానుసారం ఫెసిలిటేషన్ ఆఫ్ లక్ పతి దీది లబ్ధిదారులకు ముద్రా రుణాల చెక్కులను ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసిటి ఉదయభాస్కరి చేతుల మీదగా ఆదివారం అందజేశారు. మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల సమైక్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. సిఆర్పి (యానిమేటర్లకు) సుస్థిర జీవనోపాధి కల్పనే లక్ష్యంగా రానున్న కాలంలో సెర్ప్ సిబ్బంది అందరూ కలిసి పేదరిక నిర్మూలన, జీవన పాదుల ఏర్పాటు, సామాజిక ఎదుగుదల, సంపూర్ణ అక్షరాస్యత, ఆరోగ్యం, పౌష్టికాహారంపై ప్రగతి సాధించాలని సూచించారు. ప్రధాని ప్రత్యక్ష ప్రసంగాన్ని వీక్షించి అనంతరం లబ్ధిదారులకు రూ.25లక్షల విలువైన చెక్కులు, రుణ మంజూరు పత్రాలు భట్టిప్రోలు, పెదపులివర్రు యూనియన్ బ్యాంకు శాఖల ద్వారా అందజేశారు. లక్ పతి దీదీలు, సిఆర్పిలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది కలసి షాలుకప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఏటిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, ఎస్ఎన్ మేనేజర్ అశోక్, ఎంఎస్ఎ శిరీష, సీసీలు హనోక్, రజనీ, ఎంఎస్ఈసి సభ్యులు, యానిమేటర్లు పాల్గొన్నారు.

షుగర్ ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమ ఆవరణలో షుగరు ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 1053 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెలకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిబిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. కేవలం మందులపై ఆధార పడకుండా జీవన విధానం, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని వైద్యులు సూచించారు. మానసిక ఆందోళన తగ్గించుకోవాలని చెప్పారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం అలవాటు చేసుకోవడం ద్వారా షుగరు నియంత్రణలో ఉంచుకోవచ్చని చెప్పారు. క్యాంపులో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్ యాదవ్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ సురేష్, మిత్ర ల్యాబ్ వలి, దుర్గగుడి శీను, గోపాల్, వాడరేవు స్కూల్, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి సహాయక ఏర్పాట్లు చేశారు.



వాడరేవులో వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

పొదుపు సంఘాల మహిళలకు శిక్షణ




స్త్రీనిధి రుణం చెక్కు అందజేస్తున్న ఎపిఎం డి మస్తానరావు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య సభ్యులు, పొదుపు సంఘాల సభ్యులతో ప్రధాన మంత్రి మోదితో జరిగిన ఆన్ లైన్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. మహిళలు పొదుపు సంఘాల్లో ఉండి లక్షాధికారులు కావాలని ఆన్ లైన్‌లో మోది సూచించారు. లక్ పక్ దేదిగా నిర్ణయించినట్లు ఎపిఎం డి మస్తానరావు తెలిపారు. మహిళలకు ఎంపీపీ వై ఎలమంద సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఒ ప్రసాదరావు, వెలుగు సిసి వెంకయ్య, విఒఎలు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అద్దంకి : లోక్ పద్ దీద సమ్మేళన్ లైవ్‌లో ప్రధాని మోదీ లైవ్‌ను పొదుపు సంఘాల మహిళలు వీక్షించారు. తిమ్మాయపాలెంలో ప్రధాని లైవ్ ప్రోగ్రాం ఆదివారం నిర్వహించారు. మహిళలు సుస్థిరమైన జీవనోపాధి కోసం అవసరమైన ఆర్థిక తోడ్పాటు రుణాల రూపంలో అందించనున్నట్లు ఎపిఎం తెలిపారు. ఏడాదికి కుటుంబ ఆదాయం రూ.లక్ష ఉన్నవారిని గుర్తించి ఆర్థిక తోడ్పాటు, సాంకేతిక సహకారం, శిక్షణలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రూ.లక్షకు పైగా ఆదాయం వచ్చేలా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎపిఎం, సీసీలు, విఒఎలు హాజరయ్యారు. అనంతరం సిఐఎఫ్ శ్రీనిధి బ్యాంకుల రుణాల చెక్కు అందజేశారు.



స్త్రీనిధి రుణం చెక్కు అందజేస్తున్న అద్దంకి ఎపిఎం



గ్రామాభివృద్ధికి ఐటిడిపి అధ్యక్షుడు కరిముల్లా తోడ్పాటు

సిమెంటు బల్లల ఏర్పాటు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మణికేశ్వరం గ్రామ ప్రధాన కూడలిలో ప్రజలు కూర్చునేందుకు కనీస బల్లలు కూడా లేని పరిస్థితి గమనించి తన సొంత ఖర్చులతో రెండు సిమెంటు బల్లలు ఏర్పాటు చేసినట్లు ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ కరిముల్లా తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో ఎల్లప్పుడూ గ్రామ అభివృద్ధికి, ప్రజల సేవకై ముందడుగు వేస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల ప్రయోజనాల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని కోరారు.

ప్రజాశక్తి
5
సోమవారం 26 ఆగస్టు 2024

దిగుబడి తగ్గి.. పెట్టుబడి రాక..

- అరబస్తాకు మించని నువ్వుల దిగుబడి
- కోత ఖర్చులు కూడా రాని వైనం
- నష్టాల బాటలో రైతులు

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

నువ్వు పంట సాగుచేసిన రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారు. ఎకరానికి అర బస్తాకు మించి దిగుబడి రావడం లేదు. గత మే కురిసిన తొలకరి వర్షాలతో పొలాలు పదునెక్కాయి. వాతావరణం అనుకూలంగా ఉంటడంతో రైతులు నువ్వు పంటకు సాగు చేశారు. మండలంలో సుమారు 2వేల ఎకరాల్లో పంట సాగు చేశారు. తర్వాత చినుకు జాడ కనిపించలేదు. పంట బెట్టకొచ్చింది. ఈ క్రమంలో రెండు సారు తేలికపాటి జల్లులు పడ్డాయి. పైరు కొచ్చెం పచ్చబడింది. దీంతో కొందరు రైతులు పంట దిగుబడి వస్తుందని ఆశపడి రెండుసార్లు పురుగు మందు పిచికారీ చేశారు. భూమిలో సరైన తేమశాతం లేకపోవడంతో గింజలు సక్రమంగా వస్తాయోలేదోనని రైతులు పంటను దున్నివేశారు. ఎకరానికి సుమారు రూ.4 వేల వరకూ పెట్టుబడి పెట్టారు. కొద్దిగా వర్షం పడడంతో ఎంతో కొంత దిగుబడి వస్తుందని ఆశించిన కొందరు రైతులు పంటను దున్నకుండా అలాగే ఉంచారు. పంట కోతకు వచ్చింది. కొందరు రైతులు నువ్వు పంటను కోసి గూళ్ళ పెట్టారు.



కోత కోసి కుప్పలు పెట్టిన నువ్వు పంట

ప్రస్తుతం నూర్పిడి చేస్తున్నారు. ఎకారినిక కనీసం ఒకటి, రెండు బస్తాల దిగుబడి వస్తుందని రైతులు ఆశించారు. అయితే అరబస్తాకు మించి దిగుబడి రావడం లేదు. దీంతో కోత, నూర్పిడి ఖర్చులు కూడా రావడని రైతులు ఆవేదన చెందుతున్నారు. విత్తనాలు, దున్నకం , పురుగు మందుల పిచికారీ , కోతకూలి, నూర్పిడి మొదలగు ఖర్చులు కలిపి ఎకరానికి రూ.12 వేల మేర పెట్టుబడి పెట్టినట్లు రైతులు తెలిపారు. అరబస్తా దిగుబడి వస్తే రూ.5 వేల మించి రాదని చెబుతున్నారు. దీంతో ఎకరానికి రూ.7 వంతున నష్టపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

పంట దున్నివేశా

బెల్లం వెంకటేశ్వరావు, ఉప్పుగుండూరు



తొమ్మింది ఎకరాల్లో నువ్వు పంట సాగుచేసా. ఒకసారి పురుగుమందు పిచికారీ చేశారు. ఎకరానికి సుమారు రూ.4 వేల వంతున ఖర్చు అయ్యింది. వర్షాలు లేనందున పంట దెబ్బతింది. దిగుబడి వచ్చే పరిస్థితి లేక పోవడంతో పంట మొత్తం దున్ని వేశా. దీంతో పెట్టు బడి మొత్తం నష్టాపోవాల్సి వచ్చింది.

పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు

దాసరి శ్రీనివాసరావు



ఎనిమిది ఎకరాల్లో నువ్వు పంట సాగుచేసా,ఎకరానికి రూ.12 వేలన పెట్టుబడి పెట్టా. ఎకరానికి బస్తా మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. దీంతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించలేదు.

ఆదమరిస్తే అంతే సంగతులు..

- రోడ్డు మలుపు వద్ద పొంచిఉన్న ప్రమాదం
- రక్షణ గోడలు ఏర్పాటు చేయని వైనం
- ఆందోళనలో వాహన చోదకులు

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం అనకర్లపూడి గ్రామంలో రోడ్డు మలుపు ప్రమాదకరంగా ఉంది. అక్కడ ఎవరైనా ఆదమరిస్తే ప్రమాదానికి గురికాక తప్పదు. గ్రామంలోని మురుగునీరు రోడ్డు మధ్యలో నుంచి వెళ్లేందుకు రోడ్డు ములుపు కాలువ ఏర్పాటు చేశారు. ఆ కాలువకు రెండు వైపుల రక్షణ గోడలు ఏర్పాటు చేయలేదు. దీంతో అక్కడ ప్రయాణం



ప్రమాకరంగా ఉన్న రోడ్డు మలుపు ఇదే..

ప్రమాదరకంగా మారింది. అక్కడ రక్షణ గోడలు నిర్మించలేదు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో వాహన చోదకులు దగ్గరకు వచ్చే వరకూ అక్కడ రోడ్డు మలుపు ఉన్నట్లు కనిపించదు. కొండపి నుంచి మద్దులూరు మీదుగా ఒంగోలుకు ఈ రహదారిలోనే వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మూల మలుపు వద్ద రక్షణ గోడలు లేక పోవడంతో ఎక్కడ ప్రమాదానికి గురికావాల్సి వస్తుందోనని వాహన చోదకులు హడలిపోతున్నారు. రోడ్డు మూల మలుపులో ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ పంచాయతీ, ఆర్అండ్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు, వాహన చోదకులు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు చేసి, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని స్మార్ట్‌జెన్ గ్లోబల్ స్కూల్‌లో ఆదివారం ముందస్తు కష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలు శ్రీకష్ణుడు, గోపికల వేషధారణలతో సభికులను అబ్బురపరచారు. నత్యాలు, సాంస్కతిక ప్రదర్శనలతో తమ సజనాత్మకతలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి కష్ణుడి జన్మదిన ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి, ప్రిన్సిపల్ లలిత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఒంగోలు అపెక్స్ స్కూల్లో..



టంగుటూరు బాష్యం స్కూల్‌లో...



శింగరాయకొండ స్మార్ట్‌జెన్ గ్లోబల్ స్కూల్‌లో...

ఒంగోలు సబర్బన్ : స్థానిక సుజాతనగర్‌లోని అపెక్స్ హైస్కూల్లో కష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చిన్ని కష్ణుడు, గోపికల వేషధారణతో కనువిందు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. శివకోటి రెడ్డి మాట్లాడుతూ చిలిపి కష్ణుడికి గోపికలతో ఉన్న అనుబంధం, శ్రీకష్ణుడి జన్మ రహస్యం గురించి వివరించారు. అనంతరం ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

టంగుటూరు : స్థానిక బాష్యం స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ అలరించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఖాదర్ బాషా, ప్రధానోపాధ్యాయురాలు ఎం. జయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న మద్దాళి మాధవరావు

మద్దాళికి సేవా పురస్కారం

ప్రజాశక్తి-చీమకుర్తి

అభయ కళారాధన సేవా పౌండేషన్ అధ్యక్షుడు మద్దాళి మాధవరావు అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తి సేవా పురస్కారం అందుకున్నారు. ఒంగోలులోని ఎకెవికె కళాశాలలో ఎల్‌సిఎస్ పౌండేషన్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మద్దాళికి పురస్కారం అందజేశారు. గత ఇరవై ఏళ్లుగా అభయకళారాధన సంస్థ ఆధ్వర్యంలో మద్దాళి మాధవరావు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆ సేవలకు గుర్తింపుగా పురస్కారం అందజేసి సత్కరించారు. ప్రశంశాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మావన హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు జడా సురేష్‌బాబు, ఎసిఎన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యురాలు మన్నే మానస, శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హస్పిటల్ వైద్యులు చాపల వంశీకృష్ణ, కొత్తపట్నం తహశీల్దారు పిన్నిక మధుసూధనరావు, ప్రిన్సిపల్ తారకనాథ్, విజయలక్ష్మి, లిటిల్‌చాంప్స్ సెక్రటరీ బుచ్చేశ్వరరావు, ఎన్‌హెచ్‌ఆర్ఐ తెలంగాణా అధ్యక్షులు శేఖర్, మధుకృష్ణ దోస్తి పౌండేషన్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాల్గొన్నారు.



డిఎస్‌పిని సన్మానిస్తున్న నాయకులు

డిఎస్‌పిని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-టంగుటూరు

ఒంగోలు డిఎస్‌పి శ్రీనివాసరావును టంగుటూరు గ్రామ టిడిపి నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త, టంగుటూరు మాజీ సర్పంచి బెల్లం జయంతి బాబు, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖరరావు డిఎస్‌పిని మార్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువా కప్పి సత్కరించారు. డిఎస్‌పిని కలిసిన వారిలో టిడిపి గ్రామ అధ్యక్షుడు కామని విజయ కుమార్, రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, దామచర్ల శ్రీధర్ తదితరులు ఉన్నారు.



ప్రధాన కూడలిలో పరిశీలిస్తున్న సిఐ సోమశేఖర్

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కొండపి

మండల కేంద్రమైన కొండపిలో ట్రాపిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని సిఐ సోమశేఖర్ తెలిపారు. ఉదయం సాయంత్రం సమయాల్లో ఆర్‌టిసి బస్టాండ్ , జెండా చెట్టు, కామేపలి సర్కిల్ వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాపిక్ సమస్య లేకుండా చూస్తామన్నారు. దుకాణాల యజమానులకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అన్ని రోడ్లలో ఫుట్ మార్చ్ చేస్తూ ట్రాఫిక్‌ను క్లియర్ చేసినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. మోటార్ సైకిల్ నడపేవారందరూ కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు

పెరగనున్న 'బర్లీ' పొగాకు సాగు

- పెరిగిన పొగాకు సాగు భూముల కౌలు ధరలు
- విస్తృతంగా బర్లీ పొగనారు మళ్ల పెంపకం

ప్రజాశక్తి - ఇంకొల్లు

గత ఏడాది నల్లబర్లీ, తెల్లబర్లీ పొగాకు ధరలు అధికంగా ఉండటంతో పాటు బ్యారన్ పొగాకు ధరలు బాగా ఉన్నాయి. దీంతో ఈ ఏడాది రైతులు ఎక్కువగా పొగతోటలు సాగు చేయటానికి సిద్ధం అవుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో ఎక్కువగా బ్యారన్ పొగాకు పండిస్తారు. ఇంకొల్లు, పర్చూరు, కారంచేడు, చిలకలూరిపేట, నందిపాడు మండలాల్లోని గ్రామాల్లో ఎక్కువగా బర్లీ సాగు చేస్తారు. గత ఏడాది బర్లీ పొగాకు సాగు చేసిన రైతాంగంలో రెడౌంతలు మందిపైగా లబ్ది పొందారు. మొన్నటి వరకు ధరలు బాగా ఉండటంతోపాటు దిగుబడి ఎక్కువగా వచ్చిన ముదురు పొగాకు సాగు చేసిన రైతులకు ఎకరాకు రూ.60 వేల నుంచి రూ.90వేల ఆదాయం వచ్చింది.

శనగ, మిరప రైతులూ పొగాకు వైపు చూపు

గత కొన్నేళ్లుగా విస్తృతంగా మిరప తోటలు సాగుతో పాటు శెనగసాగు చేపట్టిన రైతులు దిగుబడులు, ధరలు తగ్గి నష్టపోయారు. తెగుళ్లు, కలుపు బెడదతో దెబ్బ తిన్నారు. శనగ, మిరప సాగు చేసిన ఎక్కువ మంది రైతులు అప్పుల పాలయ్యారు. దీంతో ఆయా రైతులు ప్రత్యామ్నాయంగా వైట్ బర్లీ, నల్లబర్లీ పొగాకు సాగుకు మొగ్గు చూపుతున్నారు.

పెరిగిన భూమి కౌలు ధరలు

ఈ ఏడాది పొగాకు సాగు ముమ్మురంగా చేపట్టే ప్రయత్నంలో కొన్ని ప్రాంతాల్లో భూముల కౌలు ధరలు గత ఏడాదితో పోల్చుకుంటే బాగానే పెరిగాయి. పొగాకు పేరెన్నిక గన్న ప్రాంతవాసులైన పర్చూరు, యద్దనపూడి మండలంలోని పలువురు రైతులు కౌలు ధరలు ఈపాటికే ఎకరాకు రూ.30వేల నుంచి రూ.35వేల వరకు తీసుకున్నట్లు చెబుతున్నారు. దిగుబడి తగ్గే పొలాలు కూడా ఎకరాకు రూ.20వేల నుంచి రూ.25వేల వరకు కౌలు చెల్లించనున్నారు. పొగాకు సాగులో ఆకు వలుపులు ప్రధానం. దీనికి కూలి ఖర్చు అధికంగా అవుతుంది. ఎకరాకు దిగుబడిని బట్టి రూ.30వేల నుంచి రూ.45వేల వరకు అవుతుంది. దీంతో భూములు లేని వ్యవసాయ కూలీలు కొందరు తమ సొంతగా పనిచేసుకుంటే ఈ కూలీ సొమ్ము కలిసొస్తుందని, ఒకరికి కూలికి పోయే పని లేదని భూములు కౌలుకు తీసుకుంటున్నారు. దిగుబడి, ధరలు కలిసి వస్తే ఇంకా ఎక్కువగా మిగులుతాయన్న ఆశతో ఉన్నారు. దీతో గత ఏడాది కన్నా ఈ ఏడాది భూముల కౌలు ధరలు ఎక్కువగా చెల్లిస్తున్నారు.

పంట మార్పిడి, నూతన భూములపై రైతులు దృష్టి

యద్దనపూడి, చిలకలూరిపేట, పర్చూరు, కారంచేడు మండలాల్లోని కేశవరప్పాడు, హనుమోజిపాలెం, తిమర్తపాడు, స్వర్ణ గ్రామాల్లో గత ఐదారు రేళ్ళ నుంచి పొగాకు సాగు చేస్తున్నారు. దీంతో ఆ భూముల్లో సారం తగ్గుటమే కాక పొగాకు మల్లె ఎర్రడి దిగుబడి తగ్గుతుంది. అందువలన ఆ ప్రాంత రైతులు పొరుగు ప్రాంతాలైన ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి, మార్టూరు గ్రామాల్లో వచ్చి కొత్త భూముల్లో సాగుకు మొగ్గు చూపుతున్నారు. దీనికి తోడు ఆ ప్రాంతాల్లో భూమి స్వభావాన్ని బట్టి కౌలు ధరలు ఎకరాకు రూ.20వేలకు మించి లేదని రైతులు చెబుతున్నారు. గతంలో పొగాకు సాగు సాగుచేయని నూతన భూముల్లో పంట మార్పిడిలో భాగంగా కొత్తగా పొగాకు సాగు చేస్తే దిగుబడి వస్తుందని, మల్లె బెడద తగ్గుతుందని రైతులు మొగ్గుచూపుతున్నారు.



పావులూరులో పొగనారు మళ్ళు సాగు చేస్తున్న రైతులు

విస్తృతంగా పొగనారు మళ్ల సాగు

గత ఏడాది వర్షాలకు పొగ తోటలు దెబ్బతిన్నడంతో పొగనారుకు మంచి గిరాకీ వచ్చింది. మొదట్లో నారు మూట రూ.2వేల నుంచి రూ.3వేలు అమ్మినప్పటికీ రాను రాను సాగు పెరిగే కొద్దీ వర్షానికి పొలం దెబ్బతిని మూట రూ.9 వేల వరకు పలికింది. మూటకు 7వేల మొక్కలు ఇస్తారు. ఎకరాకు 8వేల నుంచి 9వేలు మొక్క అవసరం అవుతుంది. మూట నారు కాకుండా అదనంగా కొంత కొనుగోలు చేయాలి. ఎకరాకు ఒక సమయంలో నారుకే రూ.12 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారు. పొగనారు గతేడాది గిరాకీగా అమ్మటంతో నారు పెంపకం దారులు లబ్ది పొందారు. దీంతో ఈ ఏడాది విస్తృతంగా పొగాకు నారు మళ్ళు సాగు చేపట్టారు. మార్టూరు మండలం ద్రోణాదుల, బొబ్బేపల్లి, యద్దనపూడి మండలం తాతపూడి, ఇంకొల్లు మండలం పావులూరు, నాగండ్ల గ్రామాలతో పాటు కొల్లపూడి, హనుమోజీపాలెం గ్రామాల్లో కూడా కొత్తగా ఈ ఏడాది పొగాకు నారు సాగు చేపట్టారు. ఈపాటికే కొన్ని ప్రాంతాల్లో పొగనారు మొలిచి ఉంది. నాట్లు చేబడితే లబ్ది పొందుతామన్న ఆశతో నారుమడి సాగు రైతులు వున్నారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ నూతన అధ్యక్షుడిగా పొగడదండ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానికంగా ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన నూతన కార్యవర్గం ఎంపిక ఆదివారం నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా పొగడదండ వెంకట సుబ్బారావును సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు సాయని లక్ష్మీనారాయణ, బాణాల ఉమామహేశ్వరరావు ఎంపికయ్యారు. సెక్రటరీగా అందే రవికుమార్, జాయింట్ సెక్రటరీలు రంగిసెట్టి సాంబశివరావు, అందే శ్రీనివాస రావు, కోశాధికారి పొగడదండ వెంకటరమణ ఎన్నిక య్యారు. 34 మంది సభ్యులు ఎన్నికల్లో పాల్గొన్నారు. అధ్యక్ష ఎన్నికకు 34ఓట్లు పోల్‌కాగా ఐదు ఓట్ల మెజార్టీతో పొగడదండ వెంకట సుబ్బారావు గెలుపొందారు. సెక్రెటరీ అభ్యర్థులు అందే రవికుమార్, గుద్దంటి పూర్ణ చంద్రరావు తలపడగా ఆరు ఓట్ల మెజార్టీతో అందే రవి కుమార్ గెలుపొందారు. కాయల వెంకట్రావు, పొగడదండ వెంకటరమణ కోశాధికారిగా పోటీ పడగా ఆరు ఓట్ల మెజార్టీతో పొగడదండ వెంకటరమణ గెలుపొందారు. ఎన్నికల కోసం సభ్యులు పట్టుబట్టారు. ఎన్నికలు జరుగుతాయని సభ్యులు ఎవ్వరూ ఊహించలేదు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎంపికైన పొగడదండ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ దేవస్థానం ప్రతిష్ట మరింతగా పెంచేందుకు కృషి చేస్తానన్నారు. పెద్దల సలహాలు పాటించి సభ్యుల సహకారంతో నిరంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. నూతన సెక్రెటరీ అందే రవికుమార్ మాట్లాడుతూ ఎలక్షన్లో తనను గెలిపించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో దేవస్థానం సభ్యులు పాల్గొన్నారు.




నూతనంగా ఎంపికైన కార్యవర్గం

గంజాయి విక్రేతలు అరెస్టు

ముద్దాయిల నుండి 2కేజీల గంజాయి, బైకు స్వాధీనం

ప్రజాశక్తి - రేపల్లె

నిషేధిత గంజాయి విక్రయిస్తున్న 6మంది వ్యక్తులను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. డిఎస్‌పి టి మురళీకృష్ణకి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని బేతపూడిలో పల్లెకోన వెళ్ళు రోడ్డులో నిర్మాణంలో ఉన్న ఆర్‌బికె సచివాలయం వద్ద గంజాయి విక్రయిస్తున్న 6మంది వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ మల్లిఖార్జునరావు తెలిపారు. కలగట్ల భాను ప్రకాష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలిపారు. వారి వద్ద నుండి 2కేజీల గంజాయి, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురు మైనర్లతో సహా మరో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆళ్ల మూడి సుదర్శన్, పులివర్తి రాధాకృష్ణ, కనపర్తి సుగుణరాజు తోపాటు ముగ్గురు మైనర్లు ఉన్నారని తెలిపారు. పట్టుబడ్డ వారిని పోలీసు స్టేషన్‌కు తరలించి ప్రథమ ముద్దాయిలైన పులివర్తి సుమంత్‌ను విచారించినట్లు తెలిపారు. అరకు, పాడేరులలో గంజాయిని తక్కువ ధరకు కొనుక్కుని వచ్చి మిగిలిన వారికి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిపారు. మిగిలిన వాళ్ళు కుడా గంజాయిని ఇంకా ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. జలసాలకు అలవాటు పడి వ్యసనాలకు బానిసై గంజాయి విక్రయిస్తూ ఎప్పటిలాగే గంజాయిని అమ్ముతూని రాగా అందిన సమాచారం మేరకు దాడిచేసి పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయి సమాచారం తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎయిడ్స్ అవగాహన బ్యానర్ ప్రదర్శిస్తున్న సాగర్

అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన

ప్రజాశక్తి - అద్దంకి

నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా అమూల్యమైన జీవితాన్ని కాపాడుకోవాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మేదరమెట్ల టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ పేర్కొన్నారు. యువత అతి చిన్న వయసులోనే మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారని అన్నారు. ఆ మత్తులో విచక్షణ కోల్పోయి విచ్చలవిడి శృంగారానికి పాల్పడటం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ సోకే ప్రమాదం ఉందని అన్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా మంచి అవగాహన కలిగించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అసుమర్తిపాలెంలోని జెసిఎం హాలులో ఎయిడ్స్ నియంత్రణ మండలి, హెల్ప్ టిఐ ఆధ్వర్యంలో 'మీకు తెలుసా' ఐఈసి అవగాహనలో భాగంగా అవగాహన కల్పించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ ప్రజల్లో అపోహలు, అనుమానాలు తొలగించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. బాధితుల పట్ల వివక్షత చూపకూడదని అన్నారు. కండోమ్ వినియోగం వల్ల ఏ విధంగా సంక్రమించదో అవగాహన కలిగించారు. 2030 కల్లా దేశంలో హెచ్ఐవి, ఎయిడ్స్ సమూల నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఓఆర్‌డబ్ల్యు కరుణ, శ్రావణి, పిఈలు పాల్గొన్నారు.

సంక్షేమసేన అధ్యక్షునిగా ఫణికుమార్

ప్రజాశక్తి - చీరాల



ఫణి కుమార్

కాపు, బలిజ సంక్షేమ సేన ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం మేరకు నియోజకవర్గ అధ్యక్షునిగా పోలుదాసు ఫణి కుమార్ ను నియమిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల కృష్ణ ఆదివారం తెలిపారు. కాపు బలిజ సంక్షేమ శాఖ సిద్ధాంతాలకు కట్టుబడి సేవలు అందించాలని కోరారు.

'108'ను వేధిస్తున్న ఫేక్ కాల్స్

ప్రజాశక్తి - అద్దంకి

గత కొద్ది రోజులుగా అద్దంకి 108 అంబులెన్సుకు ఫేక్ కాల్స్ వస్తున్నాయని ఇఎంటి తెలిపారు. మండలంలోని ధర్మవరం పరిసర ప్రాంతాల్లో ఆక్సిడెంట్ జరిగిందని సమాచారం ఇవ్వడం, అక్కడకు అంబులెన్సు వెళ్లేసరికి ఎవరూ లేకపోవడం, ఫోన్ ఎత్తకపోవడం జరుగుతుందని తెలిపారు. 80749 94848 నెంబర్ కాలర్ ఐడిలో రాఖీ ధూళిపాళ్ళ అని వస్తుందని తెలిపారు. గతంలో కూడా ఇదే తరహాలో అద్దంకి పట్టణం మధురానగర్ ఏరియాలో పదుల సంఖ్యలో ఫేక్ కాల్స్ వచ్చాయని తెలిపారు. అప్పట్లో ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారం లభించిందని 108 వాహన ఇఎంటి హరిబాబు తెలిపారు. ఇటువంటి కాల్స్ వలన నిజంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి అంబులెన్సు అందుబాటులో ఉండలేకపోతుందని తెలిపారు. ఇలాంటి ఫేక్ కాల్స్ చేసి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని కోరారు.

26న ఖోఖో జట్లు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

సెప్టెంబర్ నెలలో జరుగనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లాల (ప్రకాశం, బాపట్ల) సబ్ జూనియర్ బాల, బాలికల జట్ల ఎంపిక ఈనెల 26న స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల్లో జరుగుతుందని ప్రకాశం జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుర్రా భాస్కరరావు, కాశీ విశ్వనాథరెడ్డి ఆదివారం తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 14ఏళ్లలోపు ఉండాలని తెలిపారు. 2010 అక్టోబర్ తర్వాత జన్మించిన వారై ఉండాలని అన్నారు. ఎత్తు, బరువు, వయసు, కలిపి 215 పాయింట్లు ఉండాలని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 26న ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరై ఖోఖో రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామరెడ్డిని కలిసి రిపోర్ట్ చేయాలని కోరారు.

నేడు బాలబాలికలకు పోటీలు

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా బాల, బాలికల చేత ఉట్టి కొట్టించి సోమవారం దేవత వేషధారణలు ప్రదర్శిస్తారని ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎస్ కోటిరెడ్డి, దేవస్థాన ఛైర్మన్ రావూరి వెంకట శివప్రసాద్ తెలిపారు. కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శిస్తారని తెలిపారు. ప్రదర్శన చేసిన బాల, బాలికలు అందరికీ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం నుంచి విశేష పూజలు, పారాయణం, గోపూజ జరుగునని తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ వినోద్ బాబు

ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - పంగులూరు

ఎదురుగా వెళుతున్న కట్టెల లారీని క్రాస్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండలంలోని కస్వాపురం సమీపంలో జరిగింది. రేణింగవరం ఎస్ఐ బి వినోద్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అలవలపాడుకు చెందిన షేక్ నాగూర్ కుమారుడు షేక్ బడే సాహెబ్ (28) శనివారం రాత్రి 11 గంటల సమయంలో మోటార్ బైక్‌పై అద్దంకి వెళుతున్నాడు. కశ్యాపురం అన్నదాత కోల్డ్ స్టోరేజ్ సమీపంలోకి రావడంతో బైక్ ముందు కట్టెల లారీ వెళుతుంది. దాన్ని క్రాస్ చేసి ముందుకు వెళ్లేందుకు బడే సాహెబ్ ప్రయత్నించగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టాడు. ప్రమాదంలో బడే సాహెబ్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మరణించాడు. రేణింగవరం ఎస్ఐ బి వినోద్ బాబు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మృతునికి ఐదేళ్ళ కుమార్తె ఉన్నారు.



టిడిపి కార్యాలయంలో కొల్లా అశోక్‌బాబు

టిడిపి ఆఫీసును సందర్శించిన అశోక్ బాబు

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడు గ్రామంలోని తెలుగుదేశం కార్యాలయాన్ని సినీ నటులు కొల్లా అశోక్ బాబు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. స్థానికులతో సమావేశమైన ఆయన వివిధ విషయాలపై చర్చించారు.


సమావేశంలో మాట్లాడుతున్న కోటా వెంకటేశ్వరరెడ్డి

కుందేరును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - చీరాల

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశానికి ఆట్లూరి రామారావు అధ్యక్షత వహించారు. కుందేరును మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి మంచినీటి పారుదల కాలవగా మార్చుకుందామని అన్నారు. ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సమకాలీన సమాజం, సామాజిక సమస్యలు, సాంస్కృతిక రంగంలో అభ్యుదయ, ఘంటసాల చైతన్య ప్రచార ఉద్యమం ఆవశ్యకతను వివరించారు. ఘంటసాల పాట తెలుగు భాషకు ప్రాముఖ్యత తెచ్చిందన్నారు. కార్యక్రమంలో డి దశరథ రామయ్య, ఊటుకూరు వెంకటేశ్వర్లు, వివిఎస్ఆర్ శర్మ, బక్క జయరామిరెడ్డి, నాగమనోహర లోహియా, ఎ రవీంద్రనాథ్, మణి బాబు, రంగం హనుమంతరావు, వేటపాలెం వెంకటేశ్వర్లు, ఎస్‌కె సుభాని పాల్గొన్నారు.

రెండోరోజూ కొనసాగిన శతావధానం

ప్రజాశక్తి - అద్దంకి

సాహితీ మిత్ర మండలి ఆధ్వర్యంలో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్టు తరపున చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా సదన్‌లో జరుగుతున్న శతావధానం 2వరోజు సభకు ఎం కృష్ణకిషోర్ అధ్యక్షత వహించారు. తెలుగువారికే చెందిన 'అవధాన కళకు, 'పద్యవిద్య'కు దిట్టమైన పట్టుకొమ్మలుగా నిలిచి, ప్రాభవం గడించి, తెలుగు సారస్వతానికి వైభవం అందించిన కొప్పరపు సోదర కవులని డివిఎం సత్యనారాయణ కొప్పరపు కవుల ఘనతను కీర్తించి, వారు వ్రాసిన పద్యాల మధురిమను వివరించారు. తెలుగు సాహిత్య క్షేత్రంలో కావ్య ప్రజ్ఞా ధురీణులు కొప్పరపు కవులని ఎం కృష్ణ కిషోర్ అన్నారు. ఛలోక్తులు, ఉక్తి వైచిత్రితో సాహిత్య సభలు సరసవినోదినీ వేడుకలుగా సాగేవని పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి వర్ణించారు. అవధాన, ఆశుకవితా రంగంలో అగ్రేసరులుగా విరాజిల్లారని భువనగిరి పురుషోత్తం వివరించారు. 2వరోజు పృచ్ఛకులడిగిన శతావధానానికి సమస్య, చమత్కార భరితంగా, మంచి ధారతో రసవత్తరంగా శతావధాని నారాయణం బాల సుబ్రహ్మణ్యం పూరించారు. పృచ్ఛకవరేణ్యులను ట్రస్టు తరపున పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి సన్మానించారు. వారణాసి రఘురామశర్మ, డాక్టర్ ఉబ్బా దేవపాలన, ఆర్‌వి రాఘవరావు, చుండూరి మురళీసుధాకరరావు, కోటేశ్వరరావు, హనుమంతరావు, చప్పిడి వీరయ్య, లక్కరాజు, నాగేశ్వరావు, కెవి పోలిరెడ్డి, గాడేపల్లి దివాకరదత్తు, జ్యోతిష్మతి పాల్గొన్నారు. శతావధానం సోమవారం ముగుస్తుందని తెలిపారు.

భట్టిప్రోలు పంచాయతీ రికార్డులు స్వాధీనం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు పంచాయతీ రికార్డులను రేపల్లె డిఎల్‌పిఓ ఎం నరసింహారావు తన సిబ్బందితో వచ్చి ఆదివారం పరిశీలించారు. పంచాయతీలో జరిగిన అవినీతిని విచారించాలని గ్రామానికి చెందిన కొందరు పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో డిపిఓ ఆదేశాల మేరకు ఈ రికార్డుల పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. 2019 నుండి 2024 వరకు పంచాయతీలో జరిగిన లావాదేవీలను పరిశీలించి, రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు నరసింహారావు తెలిపారు. ఈ రికార్డులను ఇఒపిఆర్డి ఊహారాణికి అప్పగిస్తున్నామని తెలిపారు. వీటిని పంచాయతీ ఉన్నతాధికారులు బృందాలతో క్షుణ్ణంగా పరిశీలన జరిపేందుకు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఉన్నతాధికారుల పరిశీలనలో అవినీతి జరిగినట్లుగా తేలితే అందుకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు, ఊహారాణి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు. ఇది ఇలా ఉండగా గత కొన్ని నెలలుగా భట్టిప్రోలులో రాజకీయ నాయకుల మధ్య మాటలు తూటాలు పెరిగి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. పంచాయతీలో 2016 – 17లో పంచయితీకి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రెండు ట్రాక్టర్లు పంచాయతీ అధికారులు అప్పట్లో పంచాయతీకి


రికార్డులు స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

సంబంధం లేని వ్యక్తులకు అప్పజెప్పటం చర్చినీయాంశమైంది. 2019 నుండి ఇప్పటి వరకు పంచాయతీలో గత వైసిపి ప్రభుత్వం పాలకవర్గ సభ్యులు పంచాయతీలో అవకతవకలకు పాల్పడ్డారని గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు రికార్డులు స్వాధీనం చేసుకోవటం గ్రామంలో తీవ్ర చర్చకు కారణమైంది. అప్పట్లో ట్రాక్టర్లు అందజేసిన విషయం అప్పటి తెలుగుదేశం నాయకులు అవినీతికి పాల్పడ్డారని వైసిపి నాయకుల ఆరోపిస్తుండగా వైసిపి ప్రభుత్వ పాలనలో పంచాయతీలో రూ.కోట్ల అవినీతి జరిగిందని తెలుగుదేశం నాయకులు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ ప్రారంభం కావడం చూస్తే పరిస్థితులు ఎటువైపు వెళతాయోనని ఎదురు చూస్తున్నారు.

సెయింట్ ఆన్స్ విద్యార్థికి జెఎన్‌టియుకె అవార్డు

ప్రజాశక్తి - వేటపాలెం

కాకినాడ జెఎన్‌టియుచే అప్రిసియేషన్ అవార్డు ఫర్ ఫరఫార్మెన్స్ ఇన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అవార్డు స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థి పొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల కాకినాడ జెఎన్‌టియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రకటించిన అవార్డుల్లో కళాశాల చెందిన ఎంబిఎ విద్యార్థి సయ్యద్ ఖాజావలికి అప్రిసియేషన్ అవార్డు ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీశ్ బాబు తెలిపారు. పంజాబ్‌లోని పాటియాలలో ఇటీవల జరిగిన జాతీయ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో వివిధ విభాగాల్లో 2బంగారు, 2వెండి మెడల్స్ తమ విద్యార్థి ఖాజావలి సాధించినట్లు తెలిపారు. అంతర్జాయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు భారత దేశం తరపున


అవార్డు అందుకున్న సెయింట్ఆన్స్ విద్యార్థి ఖాజావలి

యూరప్‌లో జరగనున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైనట్లు పిడి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. అవార్డు పొందిన సందర్భంగా కళాశాల ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఆర్ ఇమ్మానియేల్, డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు అభినందించారు.

ఒకరోజు గ్రామ సభతో ప్రజలకు అన్యాయం

వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి - వేమూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రంలో వివిధ రకాల పనులను గుర్తించేందుకు ప్రభుత్వం ఒకరోజు గ్రామసభలను నిర్వహించడం వల్ల ప్రజలకు అన్యాయం జరుగుతుందని వైసిపి ఇన్చార్జ్ వరికుటి అశోక్ బాబు ఆరోపించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సభలు అనేది ఏడాదికి నాలుగు సార్లు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. అది కూడా రోజుకు ఒక గ్రామం చొప్పున గ్రామ సభ జరిగితే దానిలో అన్ని శాఖల అధికారులు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. గ్రామసభ అనేది సర్పంచి అధ్యక్షతన జరగాల్సి ఉందని అన్నారు. కానీ ఇటీవల జరిగిన గ్రామసభలో అధికారుల తప్ప ఎక్కడ సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజా ప్రతినిధులకు అవకాశం లేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 70శాతంపైగా వైసిపికి చెందిన సర్పంచులు ఉండటంతో గ్రామసభలో సర్పంచులు పాల్గొంటే ఆ పేరు సర్పంచులకు వస్తుందనే దృక్పథంతో కూటమి ప్రభుత్వం అధికారులతోనే గ్రామ సభలు నిర్వహించిందని విమర్శించారు. గ్రామసభలో ప్రభుత్వం కేంద్రానికి పంపించిన రూ.4,500 కోట్ల ప్రతిపాదనలు సరికాదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో 2020లో జగన్మోహన్‌రెడ్డి ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం కింద కేంద్రానికి రూ.10వేల కోట్లు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. దానికి అనుగుణంగా నిధులు మంజూరైనట్లు తెలిపారు. అప్పటి నుండి ప్రతి ఏట రూ.9వేలు, రూ.8వేలు, రూ.7వేలు కోట్లతో ప్రతిపాదనలు పంపించి నిధులు పొందినట్లు తెలిపారు.


మాట్లాడుతున్న వైసిపి ఇంచార్జ్ వరికుటి అశోక్ బాబు

కానీ కూటమి ప్రభుత్వంలో కేవలం రూ.4500 కోట్లకు మాత్రమే ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రం రూ.4వేల కోట్లు మాత్రమే ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. దీనివలన రాష్ట్రానికి రూ.5వేల కోట్ల నష్టం జరిగే ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ నష్టం కూలీలకు జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు జరిగే విధంగా చేస్తానని ప్రజలకు నమ్మకాన్ని కలిగించిన పవన్ కళ్యాణ్ ప్రస్తుతం దానిపై ఎందుకు నోరు మెదపటం లేదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో టిడిపి ప్రభుత్వం మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అమలుకు కృషి చేయాల్సిన బాధ్యత పవన్ కళ్యాణ్‌పై ఉందన్నారు. పవన్ కళ్యాణ్ ద్వారానే కూటమికి అధికారం వచ్చినట్లుగా ప్రజల భావిస్తున్నారని అన్నారు. హామీలు అమలు కాకుంటే బలహీనవర్గాలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.


ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న వేణుగోపాలరెడ్డి

ప్రతి మహిళా లక్షాధికారి కావాలి

ప్రజాశక్తి - కర్లపలెం

ప్రతి మహిళ లక్షాధికారి కావాలని జెడ్‌పిటిసి పిట్లా వేణుగోపాలరెడ్డి అన్నారు. స్థానిక మండల మహిళా సమైక్య కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ లక్పతి దీదీ సంభావన విక్షణ కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కచెల్లెమ్మలను లక్షధికారులను చేయటమే ప్రధాని, ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్న విన్నాదాన్ని ప్రధాని నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా మహిళా సంఘాలను విస్తృత పర్చి బలోపేతం చేసే ఉద్దేశంతో రూ.లక్షకు తక్కువ ఆదాయం ఉన్న మహిళలను గుర్తించి వారికి శిక్షణలతో పాటు ఆర్థిక సపోర్ట్ అందించి ఆదాయం రూ.లక్షకు పెంచడమే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం ప్రతిభ కనపర్చిన సిఆర్‌పిలకు ప్రతిభా పురస్కార పత్రాలు, రూ.కోటి స్త్రీనిధి రుణ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాసులురెడ్డి, సిసిలు శివకోటేస్వరరావు, అకౌంటెంట్ లక్ష్మి, విఓఎలు, మహిళలు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

ప్రజాశక్తి - చీరాల

ఇంటర్ మీడియట్ కమీషనర్ ఉత్తర్వుల మేరకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2024-25 విద్య సంవత్సరంలో అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంటర్ విద్యా శాఖ జిల్లా అధికారి డిఐఈఓ పి ఎర్రయ్య ఆదివారం తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పిజిలో 50 శాతం మార్కులు తక్కువ కాకుండా ఉత్తీర్ణులై వుండాలని అన్నారు. ఎంపికకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవ పాత్రలతో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో నేరుగా ఈ నెల 27న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు డిఐఈఓ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు గంటకు రూ.150చొప్పున నెలకు రూ.10వేలకు మించకుండా పారితోషికం ఇస్తామని తెలిపారు. విశ్రాంత ఆచార్యులు, జూనియర్ అధ్యాపకులకు ప్రాధాన్యం వుంటుందని తెలిపారు. బాపట్లలో హిందీ, పిట్లవానిపాలెంలో ఎకనామిక్స్, అద్దంకిలో ఇంగ్లీష్, ఫిజిక్స్, బల్లికురవలో ఫిజిక్స్, మార్టూరులో జంతు శాస్త్రం, ఒకేషనల్ సబ్జెక్టులు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. పిట్లవానిపాలెం సిపి అండ్ ఎం అగ్రికల్చర్ బిఎస్సి అర్హతగా ఉన్నదని తెలిపారు.


పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయితీ పొట్టి సుబ్బయ్య పాలెం గ్రామ శివారులో పేకాట శిబిరంపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.3200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై నిఘా ఉంటుందని హెచ్చరించారు.

బండెనక బండి కట్టి..

- కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా
- జిల్లాలో ఎక్కడా లభించక ఇసుకకు డిమాండ్
- సొమ్ము చేసుకుంటున్న ఇసుకాసురులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఇసుకను అక్రమమార్గాల్లో తరలిస్తున్న వారు ఇసుక రవాణాకు కొత్త మార్గాన్ని కనిపెట్టారు. ట్రైరుబండ్లపై సొంత అవసరాల కోసం ఇసుకను తీసుకెళ్లవచ్చని ఇచ్చిన అనుమతులకు వక్రభాష్యం చెబుతూ బండెనక బండి కట్టి.. అన్నట్లుగా ట్రైరుబండ్లు అన్నింటినీ ఒక చోట చేర్చి వాటికి ఒక జెసిబిని జత చేసి రాత్రికి రాత్రి ప్రభుత్వ భూమిలో లేదా అటవీశాఖకు చెందిన భూముల్లో ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఇలా ట్రైరుబండ్లు అన్నింటికీ ఇసుక ఎత్తి వాటిని ఒక స్టాక్ పాయింట్‌కు చేర్చి అక్కడ నుంచి టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఈ తంతు అంతా వేకువజామున మొదలయి తెల్లారేసరికల్లా ముగిసిపోతుంది. పలు ప్రాంతాల్లో అధికార పార్టీకి చెందిన వారే ఇసుక అక్రమ తరలింపులో ముందున్నారు. మొన్నటివరకు తమ గ్రామాల్లో వైసిపి వారు ఇసుక అమ్ముకున్నారని ఇప్పుడు అదే మాదిరిగా తాము కూడా ఇసుక అమ్ముకుని సొమ్ము చేసుకుంటామంటున్నారు. కొత్తగా ప్రజాప్రతినిధులుగా చేరిన నేతలు ఈ అక్రమాలకు తెరలేపి కొత్త పద్ధతుల్లో ఇసుక తరలింపులు చేస్తున్నారు.

జిల్లాలో ఎక్కడా అధికారికంగా ఇసుక రీచ్‌లు లేవు. ఇసుక కావాలంటే పక్కన ఉన్న గుంటూరు జిల్లాలోని కృష్ణాతీర ప్రాంతంలో ఉన్న రీచ్‌లు లేదా ఇసుక స్టాక్ పాయింట్ల వద్దకు వెళ్ళి తెచ్చుకోవాలి. దీంతో జిల్లాలో


చీరాలలో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న ట్రైరు బండ్లు (ఫైల్)

నిర్మాణరంగం, ఇతర స్థానిక అవసరాలకు ఇసుక, బుసక దొరకని కారణంగా డిమాండ్ ఏర్పడింది. ఇసుక అవసరం అక్రమార్కులకు ఊతాన్నిచ్చినట్లయింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జిల్లాలోని సముద్రతీర ప్రాంతం, కృష్ణానదీ పరివాహక ప్రాంతం నుంచి భారీ ఎత్తున ఇసుక అక్రమ రవాణా సాగింది. అప్పట్లో సదరు నేతలు ఏ రీతిలో ఇసుకను అక్రమంగా తరలించారో ప్రత్యక్షంగా చూసిన ఇప్పటి అధికార పార్టీకి చెందిన చోటా నేతలు కొత్త పద్ధతుల్లో ఇసుక తరలిస్తున్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జె.వెంకటమురళి రెండు రోజుల క్రితం హెచ్చరించారు. అయినప్పటికీ అక్రమార్కులు రాత్రి సమయాల్లో ట్రాక్టర్లు,ట్రైరుబండ్లు, జెసిబిలతో బయలుదేరి ఇసుకను తరలిస్తున్నారు. చీరాల తహశీల్దార్ గోపిక్రిష్ణ రాత్రి సమయంలో దాడులు చేయగా పాత చీరాల నుంచి ఇసుక తరలిస్తున్న 17 ట్రైరుబండ్లు, ట్రాక్టర్ దొరికాయి. ఇసుక రవాణా కోసమే కొందరు ట్రైరుబండ్లు కొనుగోలు చేసి ఇసుక తరలింపులు చేస్తున్నట్లు తేలింది. జిల్లా ఎస్పీ ఇసుక అక్రమ తవ్వకాలను, అక్రమరవాణాను జిల్లాలో పూర్తిస్థాయిలో సమర్ధవంతగా అరికట్టాలనే లక్ష్యంతో ఇసుక అక్రమ తవ్వకాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, సెబ్, పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులతో గతంలో ఇసుక అక్రమ తవ్వకాలు జరిగిన ప్రదేశాలను, ఇసుక అక్రమ తవ్వకాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను పరిశీలించారు. కర్లపాలెం మండల పరిధిలోని చింతాయపాలెం, బోలాయపాలెం, నల్లమోతువారి పాలెం, నర్రావారిపాలెం, దమ్మనవారిపాలెం, దుండివారిపాలెం, నక్కలవారిపాలెం, చీరాల మండల పరిధిలోని దేవినూతల, పుల్లయ్యపాలెం, కావూరివారిపాలెం తదితర గ్రామాల పరిధిలలో ఇసుక అక్రమ తవ్వకాలు జరగడానికి అవకాశం వున్న ప్రదేశాలను పరిశీలించారు. అయితే రాత్రి సమయంలో ర్యాలీ లాగా ట్రైరుబండ్లు, ట్రాక్టర్లు, జెసిబిలతో వెళ్లి ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతూనే ఉండటం గమనార్హం.


మాట్లాడుతున్న జాలా అంజయ్య

వ్యవసాయ రంగ పరిరక్షణకు

ఐక్య ఉద్యమాలు

వ్య.కా.సం. సీనియర్ నేత జాలా అంజయ్య పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పాలకుల విధానాలతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుందని, ఈ రంగ పరిరక్షణకు విశాల ఐక్య ఉద్యమాలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నేత జాలా అంజయ్య తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి విస్తత సమావేశాలు ఈనెల 29, 30 తేదీలలో ఒంగోలులో జరగనున్న నేపథ్యంలో సభల ఏర్పాట్లపై సన్నాహక సమావేశం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఆదివారం జరిగింది. సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాలా అంజయ్య మాట్లాడుతూ నేటికీ దేశంలో 65 శాతం పైగా ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, ఆ రంగానికి పాలకులు బడ్జెట్లో తగిన ప్రాధాన్యత ఇవ్వక సంక్షోభంలోకి కూరుకుపోతుందన్నారు. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం సమైక్య ఉద్యమాలు సాగాల్సిన అవసరం ఉందని, ఒంగోలులో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాలలో ఇందు కోసం ఒక ప్రణాళిక రూపొందించబోతున్నామని తెలిపారు. సమావేశాల నిర్వహణకు వివిధ కమిటీలు, బాధ్యులను ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు సయ్యద్ హనీఫ్, జివి కొండారెడ్డి, జి శ్రీనివాసులు, జి రమేష్, బి. రఘురాం, టి. తిరుపతిరావు, సిహెచ్ జయప్రకాష్, జి ఉమామహేశ్వరి, ఎస్‌డి హుస్సేన్, టి మహేష్, సిహెచ్ వినోద్, బి వీరాస్వామి, బి పేతురు, ఎస్‌కె అమీర్, డాక్టర్ వి మాలకొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఆగస్టు 26న శ్రీకష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని ప్రకాశం, బాపట్ల జిల్లాల ఎస్పీలు ఏఆర్.దామోదర్, తుషార్ డూడి వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

మార్కాపురం సబ్‌కలెక్టర్‌గా సహదిత్ వెంకట్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం సబ్ కలెక్టర్‌గా సహదిత్ వెంకట్ త్రివినాగ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. విజయనగరం ట్రైనీ కలెక్టర్‌గా ఇప్పటివరకు ఆయన శిక్షణ పొందారు


సహదిత్ వెంకట్ (ఫైల్)

ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు

- సమస్యలను పరిష్కరించేలా మార్గదర్శకాలు
- సచివాలయానికి వెళ్లి కూలి, రవాణా ధర చెల్లిస్తే చాలు..
- జిల్లాలో గ్రానైట్ క్వారీల ద్వారా కోట్ల రూపాయల ఆదాయం
- గనులు, భూగర్భ శాఖ జిల్లా అధికారి రాజేష్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉచిత ఇసుక విధానంలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని, ఇసుక కావాల్సిన ప్రజలు తమకు సమీపంలో ఉన్న గ్రామ సచివాలయానికి వెళ్లి కేవలం కూలి, రవాణా ధర చెల్లిస్తే సరిపోతుందని జిల్లా గనులు, భూగర్భ శాఖ జిల్లా అధికారి ఆర్.రాజేష్‌కుమార్ తెలిపారు. ఇందుకోసం సచివాలయ ఉద్యోగులకు తగిన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఇసుక కావలసిన వారు డిజిటల్ అసిస్టెంట్‌కి ఆధార్ మొబైల్ నెంబరు, ఇసుక చేరవేయాల్సిన గమ్యస్థానం, చిరునామా ఇస్తే ఎంత నగదు చెల్లించాలో చెబుతారని చెప్పారు. ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇసుక లభ్యతపై వెబ్‌సైట్‌లోనూ, ఇతర ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18004256032 నెంబర్‌కు కాల్ చేయవచ్చని చెబుతున్న ఆయనతో 'ప్రజాశక్తి' ముఖాముఖి..

ఇసుక రవాణా కోసం ధరల నిర్ణయం

15 కిలోమీటర్ల పరిధిలో ఇసుక తరలించడానికి రవాణా ధరలను నిర్ణయించారు. 16 నుంచి 30 కిలోమీటర్లు ఒక ధర, 31 నుంచి 45 కిలోమీటర్లకు ఒక ధర, 46 నుంచి 60 కిలోమీటర్ల వరకు ఒక ధర నిర్ణయించారు.జిల్లాలో ఇసుక రవాణా చేసే ట్రక్కు, లారీ ,ట్రాక్టర్ల వంటి వాహనాలు 300 ఉన్నట్లు గుర్తించారు. ఆ వాహనాలన్నింటికీ ఆన్‌లైన్‌లో నమోదు చేసి యునిక్ ఐడి నెంబర్ కేటాయిస్తారు. యునిక్ ఐడి ఉన్న వాహనాలను మాత్రమే ఇసుక రవాణాకు అనుమతిస్తారు. ఇసుక రేవు నుంచి 15 కిలోమీటర్ల వరకు ఆరు చక్రాలు వాహనంలో 10 టన్నులు ఇసుక రవాణా చేయడానికి రూ.2 వేలు ధర నిర్ణయించారు. 10 చక్రాలు వాహనంలో 18 టన్నుల ఇసుక రవాణా ధర రూ.3 వేలుగా నిర్ణయించారు. 12 చక్రాల వాహనంలో 21 టన్నులు ఇసుక రవాణా ధర 4 వేలు, అలాగే ట్రాక్టర్‌లో 5 టన్నుల ఇసుక రవాణా చెయ్యడానికి రూ.1,500 ఛార్జీలను నిర్ణయించారు.



అక్టోబర్ 15 నుంచి రీచ్‌లు ప్రారంభించడానికి చర్యలు

అక్టోబర్ 15 నుంచి జిల్లాలోని ఐదు ఇసుక రీచ్‌లు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇసుక లభ్యత ఆధారంగా జిల్లాలోని ఆరు నియోజకవర్గ కేంద్రాల్లో ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేస్తారు. జిల్లాలోని గాజుర్లంక, జువ్వలపాలెం రీచ్‌ల నుంచి ఇసుక లభించే అవకాశం ఉంది. ఈ రెండు చోట్ల 1 లక్షా 50 మెట్రిక్ టన్నుల ఇసుక లభిస్తుంది. ప్రస్తుతం కృష్ణా నదిలో నీటి ప్రవాహం ఉన్న నేపథ్యంలో ఉధృతి తగ్గాక అనుమతులు తీసుకుని ఇసుక రీచ్‌లను ప్రారంభిస్తారు. గుంటూరు జిల్లాలోని కొల్లిపర ,మున్నంగి, గుండె మెడ, తల్లాయపాలెం, లింగాయపాలెం రేవుల వద్ద కావలసినంత ఇసుక లభ్యమవుతుంది. ఇసుక కావలసినవారు ఆ ప్రాంతాలకు వెళ్లి నియమనిబంధనల మేరకు తెచ్చుకోవచ్చు. జిల్లాలో ఏ ప్రాంతంలో అయినా అక్రమంగా ఇసుక, బుసక తవ్వకాలు జరిపితే అక్రమ రవాణా దారులపై చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఇసుక అక్రమార్కులపై రూ.15 కోట్ల జరిమానాలు విధిస్తూ డిమాండ్ నోటీసులు ఇవ్వడం జరిగింది.

క్వారీల ద్వారా గణనీయమైన ఆదాయం

జిల్లాలో గ్రానైట్ క్యారీలు,వాటి అనుబంధ పరిశ్రమల నుంచి వచ్చే సీనరేజ్ ద్వారా గణనీయమైన రీతిలో ఆదాయం సమకూరుతుంది. బాపట్ల జిల్లా ఏర్పడిన ఏడాది కాలం తరువాత గనులు, భూగర్భ శాఖ జిల్లా కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కార్యాలయం ఏర్పాటులో కొంత జాప్యం నెలకొన్నప్పటికి సీనరేజ్ వసూళ్ళతో పాటు, అక్రమ గ్రానైట్, ఇసుక,బుసక తరలింపులను నిరోధిస్తూ కోట్ల రూపాయల మేర జరిమానాలు విధించడం జరిగింది.

సీనరేజ్ ద్వారా గతేడాది రూ 97 కోట్ల ఆదాయం

జిల్లాలోని బల్లికురవ, సంతమాగులూరు, గురిజేపల్లి ప్రాంతాల్లో 170 క్వారీల వరకు ఉన్నాయి. ప్రస్తుతం 500 హెక్టార్లలో విస్తరించి ఉన్న 137 క్యారీల్లో గ్రానైట్ వెలికితీత జరుగుతుంది. ఈ క్యారీల్లో స్టీల్ గ్రే, బ్లాక్ పెరల్ గ్రానైట్ లభిస్తుంది. ఈ గ్రానైట్ క్వారీల ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో సీనరేజ్ ద్వారా రూ 97 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సీనరేజ్ టార్గెట్ రూ.124 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.30 కోట్లు సీనరేజ్ ద్వారా ఆదాయం వచ్చింది. మార్చి నెలాఖరు నాటికి నిర్ణయించిన టార్గెట్ మేరకు సీనరేజ్ రాబట్టే కృషి జరుగుతోంది.

స్థానిక సంస్థలకు ఖనిజాభివృద్ధి నిధులు

జిల్లాలో ఖనిజ పరిశ్రమ ద్వారా వస్తున్న ఆదాయాన్ని జిల్లాలో పలు అభివృద్ధి పనుల కోసం రాష్ట్రప్రభుత్వం కేటాయించడం జరుగుతుంది. వచ్చిన ఆదాయాన్ని జిల్లా పరిషత్ గ్రాంట్ కింద 25 శాతం, మండలాలకు 50 శాతం కేటాయిస్తారు. మరో 25 శాతాన్ని గ్రానైట్ పరిశ్రమలు ఉన్న పంచాయతీలకు కేటాయించడం జరుగుతుంది.

స్లాబ్ విధానం లోకి పాలిషింగ్ యూనిట్లు

రాష్ట్రప్రభుత్వం పాలిషింగ్ యూనిట్ల యజమానులకు మేలు చేసేందు కోసం స్లాబ్ విధానాన్ని తెచ్చింది. గతంలో క్యూబిక్ మీటర్ల చొప్పున చెల్లింపులు ఉండేవి. ఇప్పుడు సదరు యూనిట్‌లో వాడే బ్లేడ్ లను బట్టి చెల్లింపులు తెచ్చారు. సింగిల్ బ్లేడ్ రూ.27 వేలు, డబుల్ బ్లేడ్‌కి రూ.54 చొప్పున స్లాబ్ విధానంలో చెల్లించాలి. ఈ పద్ధతిలో 22 క్యూబిక్ మీటర్లు వస్తుంది. ఆ పైన క్యూబిక్ మీటర్‌కు రూ.60 చొప్పున యజమానులు చెల్లించాల్సి ఉంటుంది. జిల్లాలో 540 వరకు గ్రానైట్ ఆధారిత పరిశ్రమలు,గ్రానైట్ కటింగ్ మరియు పాలిషింగ్ యూనిట్లు ఉన్నాయి. అన్నింటినీ శ్లాబ్ సిస్టమ్‌లోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లాలో కటింగ్ ఫాలిషింగ్ యూనిట్లు మార్టూరు, బల్లికురవ, వేమవరం, సంతమాగులూరు, గురిజేపల్లి ప్రాంతాల్లో వున్నాయి. చీరాలలో నాలుగు సిలికాసాండ్ మైనింగ్ లీజులు ఉన్నాయి. అద్దంకి మండలం ధర్మవరం, మార్టూరు మండలం నాగరాజుపల్లిలో కంకర యూనిట్లు ఉన్నాయి.